RNI NO.TELTEL/2023/90455


మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 184 సోమవారం, మే 05 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600



### రాజధాని నిర్మాణ పనులు వేగవంతం..
### సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభానికి కూటమి ప్రభుత్వం రెండు రోజుల క్రితం శ్రీకారం చుట్టింది. అమరావతి పర్యాటనలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతి నిర్మాణంలో అండగా ఉంటామని మోదీ హామీ ఇచ్చారు. దాంతో.. మోదీ టూర్ తర్వాత రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం పూర్తి కావడంతో రాజధాని పనులు పరుగులు తీయనున్నాయి. ఈ క్రమంలోనే.. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హై కోర్టు భవనాల తుది డిజైన్లపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఏం జరిగింది
# మోదీతో ఒమర్ అబ్దుల్లా భేటీ



**జమ్మూకాశ్మీర్:**పహల్గాం మారణ కాండ తర్వాత జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం ప్రధాని నరేంద్ర మోడీని కలవడం దేశ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రధాని నివాసంలో దాదాపు అరగంట పాటు జరిగిన ఈ భేటీలో పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత పరిణామాలపై ఇరువురు నేతలు క్షుణ్ణంగా చర్చించారు. ఉగ్రవాదుల దుశ్చర్యలు, వాటిని ఎదుర్కోవడానికి తీసుకుంటున్న భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.దేశవ్యాప్తంగా సంచల నం సృష్టించిన పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమవుతోందనే వార్తలు వస్తున్న తరుణంలో ప్రధాని మోడీతో ఒమర్ అబ్దుల్లా భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. జమ్మూ కాశ్మీర్‌లోని తాజా పరిస్థితులను, క్షేత్రస్థాయి వాస్తవాలను సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రధాని మోడీకి వివరించారు. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్‌లో వెల్లువెత్తిన ప్రజా నిరసనల గురించి ప్రధాని మోడీకి ఒమర్ అబ్దుల్లా తెలియజేశారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పోనీవాలా సయ్యద్ అదిల్ హుస్సేన్ షా ధైర్యసాహసాలను ప్రధానికి వివరించారు. పర్యాటకులను రక్షించడానికి ఆయన చేసిన ప్రయ త్నాలను కొని యాడారు.పహల్గాం దాడిలో పర్యాటకులను కాపాడ లేకపోయినందుకు జమ్మూ కాశ్మీర్ అసెం బ్లీలో ఒమర్ అబ్దుల్లా ఇదివరకే విచారం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సమయంలో రాష్ట్ర హోదా గురించి కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులను నివారించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు.

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం



**సూర్యాపేట :** వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వంలో పెద్దపీట వేయబోతున్నామని అన్నారు. ఇవాళ (ఆదివారం) కోదాడ పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... దేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణనను తెలంగాణ పూర్తి చేసిందని అన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో చేసిన బీసీ కులగణనను కేంద్రం అవలంబిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీసీ చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే, జనాభాకు అనుగుణంగా బీసీలకు న్యాయం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.అలాగే కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెడ్లకుంట, శాంతినగర్, పాలేరు-మోతె ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులపై సమీక్షించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని ఎన్ఎస్పీ కాల్వలపై కూడా అధికారులతో మాట్లాడారు. అధికారుల పని తీరుపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



**ములుగు:** మిస్ వరల్డ్ పోటీలకు అందాల తారలు రామప్పకు రాబోతున్నారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ములుగు జిల్లాకు పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఇక్కడ మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని అన్నారు. నిధులు ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంత్రి ప్రభాకర్, తాను అసెంబ్లీలో ఒకే బెంచ్‌లో కూర్చొంటామని అన్నారు. ఇవాళ(ఆదివారం)ములుగు జిల్లాలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గట్టమ్మ ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. రూ.5.11 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ బస్టాండ్ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అంతకుముందు గట్టమ్మ ఆలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు.తెలంగాణ దేశానికే రోల్ మోడల్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తాము చేసింది కులగణనే అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేయడం తగదని అన్నారు.


# డ్వాక్రా మహిళలకు అదిరిపోయే శుభవార్త

### :సీఎం చంద్రబాబు



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా డ్వాక్రా మహిళల కోసం, వారి రుణాల చెల్లింపును సులభతరం చేయడం కోసం ఏపీ ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. డ్వాక్రా మహిళల కోసం ఒక యాప్ ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది.డ్వాక్రా మహిళలకు శుభవార్తఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ సేవలు సులువుగా అందుబాటులో ఉండేలాగా చర్యలు చేపట్టింది. ఇక ఇదే సమయంలో ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు కూడా శుభవార్త చెప్పింది. ఇకపై డ్వాక్రా మహిళలు ఇంటి వద్ద నుండి డ్వాక్రా రుణాలు, పొదుపు చెల్లింపులను చేయడం కోసం ఒక యాప్ ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోంది.డ్వాక్రా మహిళలు రుణ వాయిదాలను చెల్లింపులు చేయడానికి ప్రతి నెల ఒకరికి బాధ్యత అప్పగిస్తారు. ఆ మహిళలు అందరి వద్ద నుండి డబ్బులు కలెక్ట్ చేసి బ్యాంకుకు వెళ్లి క్యూలైన్లో నిలబడి రుణ వాయిదాలను చెల్లింపు చేయాలి. దానికి వారికి ఆ రోజు బ్యాంకులోనే సరిపోతుంది.ఇంటి నుండి నేరుగా రుణ చెల్లింపులకు యాప్ఈ క్రమంలో ఈ సమస్యలను అధిగమించి మహిళలకు ఇబ్బంది లేకుండా చేయడం కోసం ఏపీ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల రుణ చెల్లింపు సులభం చేసే విధంగా ఓ యాప్ ని తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఈ కొత్త మొబైల్ యాప్ తో డ్వాక్రా గ్రూపుల మహిళలు నేరుగా రుణ చెల్లింపులను చేయవచ్చు. ఈ యాప్ అందుబాటులోకి వస్తే బ్యాంకులకు వెళ్లకుండా ఇంటి నుండే వారు సులభంగా రుణ చెల్లింపులను చేసుకోవచ్చు. యాప్ ని వినియోగించడం వల్ల డిజిటల్ లావాదేవీలను కూడా ప్రోత్సహించవచ్చు. కొన్ని సందర్భాలలో డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలు రుణాలను చెల్లింపు చేయడానికి వసూలు చేసిన డబ్బులు సరిగ్గా చెల్లించకపోవడం, వాటిని దుర్వినియోగం చేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్న వేళ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం నగదు బదిలీ మోసాలను తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.


# హైదరాబాద్‌లో నిర్మాణాలు చేస్తున్నారా
# అలా చేస్తే జైలుకే..



**హైదరాబాద్ :**హైదరాబాదులో ఇల్లు నిర్మిస్తున్నారా? షాపింగ్ కాంప్లెక్స్ లు గట్రా నిర్మాణం చేస్తున్నారా? అయితే ఈ విషయం మీరు తప్పక తెలుసుకోవాల్సిందే. ఇకపై హైదరాబాద్లో నిర్మాణాలు చేపట్టే వారికి కీలక అలర్ట్ ఇచ్చింది హైడ్రా. నిర్మాణాల విషయంలో అవకతవకలకు పాల్పడితే జైలుకు పంపిస్తామని తేల్చి చెప్పింది. ఇక ఆ కథ కమామిషు వివరాల్లోకి వెళితే..


వారికి చుక్కలు చూపించేందుకు సిద్ధమైన హైడ్రాచెరువులు, ప్రభుత్వభూములు, పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు, పార్కులు, రహదారులు తదితరాలను ఆక్రమించి నిర్మాణాలు చేసే వారిపైన ఉక్కుపాదం మోపడానికి హైడ్రా రెడీ అయింది. అంతేకాదు ఇసుక అక్రమరవాణా చేసేవారిని, చెరువులు, బహిరంగ ప్రదేశాలలో నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలను వేసేవారిని కూడా కఠినంగా శిక్షించడానికి హైడ్రా సిద్ధమైంది. వాళ్లపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి నేరుగా జైలుకు పంపించడమే లక్ష్యంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను సైతం ఏర్పాటు చేస్తుంది.బుద్ధ భవన్ లోని హైడ్రా ప్రధాన కార్యాలయం పక్కన ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసి హైడ్రా రంగంలోకి దిగుతుంది. ఇప్పటికే ప్రభుత్వ భూములు, చెరువులు, పరిధిలో నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసి హైదరాబాద్ వాసులను వణికించిన హైడ్రా ఇప్పుడు పోలీస్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేసి ఆక్రమణలకు పాల్పడి నిర్మాణాలు చేస్తే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ ఏమన్నారంటేఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపటం ఖాయమని, ఇదే విషయాన్ని హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ స్పష్టం చేశారు.

## ఏపీలో భారీ వర్షాలు
### ఎస్పీల్ని అలర్ట్ చేసిన హోంమంత్రి



**అమరావతి:**ఏపీలో వేసవిలో భారీ వర్షాలు కురుస్తు న్నాయి. ఇవాళ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఊదురు గాలులతో కూడిన వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. ఉదయం నుంచి పలు చోట్ల నిరంతరాయంగా వర్ష ం కురుస్తోంది. దీంతో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. వర్షాల కారణంగా జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా హోంమంత్రి వంగలపూడి అనిత నేరుగా కలెక్టర్లు, ఎస్పీలను అలర్ట్ చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇవాళ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తో ఫోన్ లో మాట్లాడిన హోంమంత్రి అనిత.. వర్షాలపై సమాచారం తీసుకున్నారు. అలాగే తాజా పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం వివిధ జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలను హోంమంత్రి అనిత అప్రమత్తం చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు.వర్షాల నేపథ్యంలో అవసరమైన మేరకు సహాయక చర్యలు అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్లు, ఎస్పీలను హోంమంత్రి అనిత ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి అనిత ఆదేశాలు ఇచ్చారు.

# మోడీతో ఢీ
# అన్న కంటే చెల్లి బెటరా



**అమరావతి:**ఏపీ కాంగ్రెస్ అధినేత్రి వైఎస్ షర్మిల సరైన రూట్లో రాజకీయం ఇపుడు చేస్తున్నారు. ఆమెలో ఇపుడు అసలైన ఫైర్ బయటకు వస్తోంది. అది ఎవరిని టార్గెట్ చేయాలో వారిని చేస్తోంది. గత ఏడాది తెలంగాణాలో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీ కాంగ్రెస్ అధినేత్రి గా బాధ్యతలు తీసుకున్న షర్మిల అన్న జగన్ ని లక్ష్యంగా చేసుకుని రాజకీయం రక్తి కట్టించారు.అప్పటికి జగన్ ఏపీ సీఎం గా ఉండడంతో షర్మిల రాజకీయం బాగా పండింది. అయితే అది కాంగ్రెస్ కి కానీ ఆమెకు కానీ వీసమెత్తు కూడా ఉపయోగపడకపోగా అప్పటికే బాగా పుంజుకున్న టీడీపీ కూటమిని మరింతగా యాడ్ అయింది. దాంతో ఏపీలో దారుణమైన ఫలితాలను వైసీపీ చవిచూసింది. మరీ ముఖ్యంగా వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా చెప్పబడే రాయలసీమలో ఆ పార్టీ జాతకం తల్లకిందులు అయింది.ఇక ఏపీలో కేవలం 18 అసెంబ్లీ సీట్లు కూడా దక్కించుకుని ప్రతిపక్ష స్థానం కూడా సాధించలేని నిస్సహాయ స్థితిలోకి వైసీపీ వచ్చింది అంటే దాని వెనక షర్మిల ఎఫెక్ట్ చాలానే ఉంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.

# మంత్రి నారాయణకు సీఎం చంద్రబాబు టార్గెట్..



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతినిర్మాణంపై మంత్రి నారాయణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టారు. రాజధానిలో మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అంతా మీ చేతుల్లోనే ఉందంటూ మంత్రి నారాయణకు లక్ష్యాన్ని నిర్దేశించారు. సీఎం వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కూటమి ప్రజాప్రతినిధులతో శనివారం సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు.అమరావతి ఆవశ్యకతను దేశప్రజలందరికీ వివరించేందుకు అమరావతి పనుల పునఃప్రారంభాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిపించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శనివారం కూట మి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతి పునఃప్రారంభ సభ విజయవంతమైందని చంద్రబాబు అన్నారు. సభ నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలందరూ సమన్వయంతో పనిచేశారని అభినందించారు."అమరావతి ఒక నగరం కాదని, ఒక శక్తిగా మారుతుందన్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయి. రాష్ట్ర వృద్ధిరేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయి. అమరావతికి ప్రధాని భరోసా ఇచ్చారు. దేశానికి అమరావతి రోల్‌మోడల్‌గా రూపొందుతుందని ప్రధాని అనడం రాష్ట్రానికి గర్వకారణం. ప్రధాని ప్రసంగం రాష్ట్ర ప్రజల పట్ల ఆయనకు ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం." అని చంద్రబాబు తెలిపారు. కాగా, అమరావతి పునఃప్రారంభ సభపై అన్నివర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని మంత్రులు పార్థసారథి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్ అభిప్రాయపడ్డారు. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాల్సిన బాధ్యత మంత్రి నారాయణపై ఉందని వ్యాఖ్యానించారు.ప్రజల భాగస్వామ్యంతోనే సభ విజయవంతం..ప్రజలందరి భాగస్వామ్యంతోనే సభ విజయవంతం అయిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సభ నిర్వహణకు సమస్త ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేసిందన్నారు. సమన్వయంతో పని చేశారంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం అభినందనలు తెలిపారు.అమరావతి రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారన్నారు. ప్రధాని ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందని, లక్షల మంది ప్రజలు పోటెత్తినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

# పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం



**ప్రజా ప్రతినిధి//కోదాడ :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం పట్టణంలోని స్థానిక నయా నగర్ లోని బాప్టిస్ట్ చర్చి నందు కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను శాలువలతో సన్మానించి బహుమతులు అందజేసారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో సాధించిన ఫలితాల కంటే మునుముందు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు జన్మించిన స్థలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణైన విద్యార్థులు పాముల కీర్తన, లిన్సీ అలెన్, మోహన్ ప్రియా అభినాయక్, పింకీ, చరణ్. కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ సభ్యురాలు శ్రీమతి జానకి ఏసయ్య బల్లి కొండ కోటయ్య, జగ్గు నాయక్, కానిస్టేబుల్ జాన్, రాంబాబు, మోసెస్, శారా, భాగ్యశ్రీ తబిత, తదితరులు పాల్గొన్నారు.

# 28 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత.....

### రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**మనప్రజాప్రతినిధి//కోదాడ:**కారుణ్య నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర నీటిపారుదల పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదివారం కోదాడ శాసనసభ్యుని క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఆరుగురు అభ్యర్థులకు కారుణ్య నియా మకాల కింద ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాల వారికి రెవెన్యూ శాఖ నందు ఐదు గురు అభ్యర్థులకు వైద్య ఆరోగ్య శాఖ నందు ఒక అభ్యర్థికి ఈరోజు మంత్రి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ నందు కాంట్రాక్టు పద్ధతిన మెరిట్ ఆధారంగా వివిధ పోస్టులలో 22 మంది అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి పేర్కొన్నారు ఉద్యోగంలో నిజాయితీగా పనిచేయాలని ఉద్యోగము పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయిక

### 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు



**నేరేడుచర్ల,మే 04(మనప్రజాప్రతినిధి):**తల్లీ,తండ్రీ,గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య,కరీం,ఉమాశంకర్,చిన్నయ్య, చంద్ర శేఖర్,వెంకట్ నారాయణ నాయక్,సువర్ణ,కాటయ్య,వెంకట మహేష్,శ్రీనివాస్,శ్రీను, శంకర్ నాయక్,ఎండి హుసేన్, విజయ్ కుమార్,చైతన్య, లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యా బుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువు కున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సా హాలతో గడిపారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తల క్షేమమే లక్ష్యంగా మంత్రి నారాలోకేష్ సత్యవేడు రాక...



**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:** తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత, ఫ్యాలెస్ లకు పరిమితం కాకుండా కార్యకర్తలకు అండగా, ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని 'యువగళం ' పాదయాత్ర లో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం, ఈనెల7వ తేది సత్యవేడు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారు.సత్యవేడు నియోజకవర్గం పై వస్తున్న రాజకీయ ఆరోపణలు, ఇన్ చార్జ్ ను నియమించాలని పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వస్తున్న అభ్యర్థనలను, విశ్లేషించి, ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తతో ముఖముఖి భేటితో అభిప్రాయ సేకరణ కూడా మంత్రి లోకేష్ చేపట్టనున్నట్లు, విశ్వసనీయ సమాచారం.ఏది ఏమైనా సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేస్తూ, కార్యకర్తల సంక్షేమం దిశగా లోకేష్ అడుగువేయనున్నట్లు స్థానిక కేడర్ చర్చించుకుంటున్నారు.కాగా మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా సమావేశ సభ, కార్యక్రమ ప్రణాళికకు అనుగుణంగా ఇక్కడ ఏర్పాట్లును షాప్ చెర్మెన్ రవినాయుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీపతి బాబు, పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు పరిశీలిస్తున్నారు.

# మంత్రి ఉత్తమ్ కీలకప్రకటన,మేజర్ ప్రాజెక్టుల్లో పూడికతీతకు శ్రీకారం

**ప్రజా ప్రతినిధి, కోదాడ:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడికతీత పనులకు రాష్ట్ర ప్ర భుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శా ఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కు మార్ రెడ్డి ప్రకటించారు.నీటి సా మర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు.జాతీయ కార్యక్రమంగా పూడికతీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. నాగార్జున సాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడం తో నీటి సామ ర్థ్యం తగ్గిపోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నా రు. ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీ తారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి. యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కోదాడ నియో జకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనస భ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపా రుదల శాఖాధికారులతో ఆదివా రం ఆయన సమీక్ష సమావేశం ని ర్వహించారు.జిల్లా కలెక్టర్ తేజ



నందలాల్ ప వార్, నీటిపారుదల శాఖా సి.ఇ ర మేశ్ బాబు తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కునేరు నుండి పాలేరు రిజర్వాయ ర్ కు వరద కాలువ ద్వారా పది టి. యం.సి ల నీటిని తరలించనున్న ట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం ని ర్మించి కోదాడ నియోజకవర్గ పరిధి లోని మోతె మండలానికి నీరు అం దించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి ప్రకటించారు. లబ్దిదారులకు చెక్కుల పంపిణీ... కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావా లని రాష్ట్ర నీటిపారుదల, పౌర సర ఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్త మ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. హుజుర్నగర్, కోదాడ నియోజకవ ర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమా ణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితా నికి అంకితం చేసి నిబద్ధత, నిజా యితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతున్నానని ఆయన అన్నారు.హుజూర్ నగర్ యోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెం డు కోట్ల ముప్పయి లక్షల రూపా యల చెక్ లను ఆయన లబ్ధిదారు లకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మా ట్లాడుతూ మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంక ల్పమని ఆయన పేర్కొన్నారు. మ హిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత వి ద్యార్థి యువతకు ఉపాధి అవకాశా లు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వా న్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పి నట్లు ఆయన వివరించారు.

# తెల్ల దొరలను ఎదురొడ్డి నిలిచిన ధీ శాలి ఓబన్న

### కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది
### రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన
### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం
### వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం: ఉత్తంకుమార్ రెడ్డి

**ప్రజా ప్రతినిధి, కోదాడ:**తెల్లదొరలను ఎదురొడ్డి నిలిచిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కాంగ్రెస్పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు తాను బీసీ



సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం



అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, ముస్లిం మైనార్టీ నాయకుడు జబ్బార్, అల్తాపు హుస్సేన్,ఎమ్మెల్సీ యేసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య రాష్ట్ర నాయకులు వంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ నాయకులు ఒంటి పులి శ్రీను బత్తుల ఉపేందర్ చింతల నాగేశ్వరరావు లింగయ్య బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు

# కర్రే గుట్ట ఆపరేషన్ ను ఆపాలి

**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:**భారత ప్రభుత్వం తీసుకునే రాజ్యాంగబద్ధం నిర్ణయాలను స్వాగతిద్దామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్నగర్ లో తెలంగాణ సాయుధ పోరాట వీం నారి పశ్యకన్నమ్మ అనారోగ్య కారణాల చేత మృతి చెందగా ఆమె ఫోటోకు నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యవస్థను నష్టపరిచే భావజాలాన్ని వామపక్ష పార్టీ సమర్థించదన్నారు. ఉగ్రవాద దాడులను అన్ని పక్షాల లాగానే మానవతా వాదానికి వ్యతిరేకమైన హింసను ఖండిస్తున్నట్లు తెలిపారు. తుపాకుల ద్వారానే చరిత్ర మారుతుందనే సిద్ధాంతానికి మేము వ్యతిరేకం అన్నారు. ప్రతి విషయానికి చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని సిపిఐ నమ్ముతుందన్నారు. కర్రే గుట్ట ఆపరేషన్ ను వెంటనే నిలుపుదల చేయాలని, అక్కడున్న మావోయిస్టులతో శాంతియుతంగా చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్లను నివారించాలని కోరారు. ఈ సమయంలో మావోయిస్టుల కూడా చట్టపరంగా ఉద్యమాలు చేసి ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో



కమ్యూనిస్టు కుటుంబం అనగానే గుర్తొచ్చేది పశ్య రాంరెడ్డి కుటుంబం అన్నారు. ఆయన సతీమణిగా పశ్య కన్నమ్మ సిపిఐ సిద్ధాంతానికి అనుగుణంగా జీవితాంతం పేద ప్రజలు, మహిళల పక్షాన పోరాటం చేశారన్నారు.పశ్య కన్నమ్మ అన్న గారు శంబిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, కుటుంబాన్ని కూడా కమ్యూనిస్టు ఎజెండా ప్రకారం నడిపించిన మహనీయురాలు పశ్య కన్నమ్మ అన్నారు.
కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ,



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్నాయక్,ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెం ట్ పశ్య శ్రీనివాసరెడ్డి,నాయకులు ఎం వెంకటేశ్వర్లు,సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,సిపిఐ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య,కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్య నారాయణ,యల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### లక్ష్య సాధనకు మహర్షి భగీరథుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి: జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు

**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి,మే 04 :లక్ష్య నిర్దేశంతో సాధన దిశగా చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని దివి నుండి భువికి గంగను తెచ్చిన భగీరథ మహర్షి పట్టుదల అసామాన్యమని స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పేర్కొన్నారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకల్లో డిఆర్ఓ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు భగీరథ మహర్షి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గంగను దివి నుంచి భువికి ఎంతో పట్టుదలతో తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అందుకే ఆయన అపర భగీరథుడు అని అన్నారు.ఆ మహనీయుడిని స్మరించు



కోవడం,జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్న సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహా మహర్షి వేడుకలను రాష్ట్ర వేడుకగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. లక్ష్య నిర్దేశంతో సాధన దిశగా చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని దివి నుండి భువికి



గంగ ను తెచ్చిన భగీరథ మహర్షి పట్టుదల అసామాన్యమని స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోత్స్న, లక్ష్మీ నారాయణ, కలెక్టరేట్ సిబ్బంది,బి సి సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### పాల్గొన్న మెదక్ మాజీ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు

**మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 04:**హవెలిఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాయలంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గౌడ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గారిని,ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు యామి రెడ్డి, సుభాష్ రెడ్డి,కిష్టా గౌడ్,సాప శ్రీనివాస్. కాయితీ దాసు. అరిగే పోచయ్య. సాప సత్తయ్య. కల్వకుంట్ల పోచయ్య.సాప సాయిలు,కాయితి శ్రీను శ్రీనివాస్, గోండ్ల సత్తయ్య. నర్ర బాలయ్య. గొండ్ల నాగరాజు. నర నరేష్ రౌతు ప్రతాప్ . ఏసు రెడ్డి,లింగ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సాప అంజయ్య గ్రామ గౌడ సంఘం నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి అధ్యక్ష పదవి పై పునరలోచన చేయాలి

**పట్టణ అధ్యక్షుడి ఎంపిక పట్ల తీవ్ర అసహనం**
**బోల్గం నాగరాజు గౌడ్**



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,04,మే:**నాగరాజుగౌడ్ మాట్లాడుతూ గత ఆరు,ఏడు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కోసం అలుపెరుగని సైనికునీలా పనిచేస్తున్నాను. పార్టీ పదవుల ఎంపికలో మీరు అనుసరించిన ధోరణి పట్ల నా తీవ్ర అసహనాన్ని, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న. సిరిసిల్ల మున్సిపాలిటీ పదో వార్డ్ కౌన్సిలర్ గా, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా, గీతా సెల్ రాష్ట్ర కన్వీనర్ గా సేవలందించిన నాకు కనీస గుర్తింపు కూడా ఇవ్వకుండా, పార్టీ అధ్యక్ష పదవి కోసం నేను వేసిన నామినేషన్ను పరిగణలోకి తీసుకోకుండా పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి పదవులు కట్టబెడుతూ, పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్లను అవమాన పరుస్తూ పార్టీ సిద్ధాంతాలను నియమాల ను పాటించకుండా ఈ ఎన్నిక జరిగింది. పార్టీ అధ్యక్ష పదవి కోసం నియమించబడ్డ సంస్థాగత ఎన్నికల అధికారి వద్ద 11 మంది నామినేషన్ వేయగా అందులో ముగ్గురికి 45 సంవత్స రాలు దాటియి అనే నిబంధనతో ఆ మూడు నామినేషన్లను తిరస్కరించారు. మరి మిగతా ఎనిమిది నామినేషన్లు కాదని అసలు నామినేషన్ వేయని తొమ్మిదో అభ్యర్థికి పదివి ఎలా కట్టబెట్టారు కనీసం, క్రియాశీల సభ్యత్వం కూడా లేని దుమాల శ్రీకాంత్ అనే వ్యక్తికి ఈరోజు పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టి పార్టీ నియమాలు ఉల్లంగించారు దీన్నిబట్టి పార్టీలో కష్టపడి పనిచేసే వారికి స్థానం లేదు అని, మీరు చెప్పక నే చెప్తున్నారు. కేవలం ధన బలం, రాజకీయ లాబీయింగ్ తోటే పదవులు పంచ్చ బడుతాయని ఈ నియామకం ద్వారా అర్థమైంది. పార్టీ కోసం అహర్నిశలు రాత్రింబవళ్లు పనిచేస్తున్న కార్యకర్తలకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా!!. ఇలా అయితే పార్టీ భవిష్యత్తులో మనుగడ సాధిస్తుందా...!! పార్టీ కోసం అనునిత్యం తమ ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా,తమ కుటుంబాన్ని సైతం త్యాగం చేసి పని చేస్తున్న వారికి మీరు ఇవ్వదలచిన సంకేతం ఇదేనా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్న గత ఆరు,ఏడు సంవత్సరాలుగా పార్టీ ఏ పిలుపునిచ్చిన,ఏ కార్యక్రమాన్ని నిర్వహించిన ముందుండి క్రియాశీలకంగా పాల్గొని, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేశారు.నాతో పాటు నన్ను నమ్ముకున్న కార్యకర్తల కు కూడా భరోసా కల్పిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతూ ముందుకు వెళ్లాను. నేను ఇన్చార్జిగా ఉన్న బూతుల్లో 90 శాతం పోలింగ్ నమోదయాల చేసి ముందు వరుసలో ఉన్నాను, గత ఎంపీ ఎన్నికల్లో నేను ప్రాతినిధ్యం వహిస్తున్న బూతుల్లో బిజెపికి అత్యధికంగా ఓట్లు రావడం జరిగింది., రికార్డు స్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు చేసి కేంద్రమంత్రి బండి సంజయ్ గారిచే సన్మానాన్ని పొందాను ఇదే నా పనితనానికి నిదర్శనం..... ఇవేవీ గుర్తించకుండా కేవలం ఏకపక్షంగా మీరు తీసుకున్న నిర్ణయం నన్ను చాలా కలిచి వేసింది... ఇతర రాజకీయ పార్టీలు లాగా బిజెపి కాదని కేవలం కష్టపడి పని చేసిన వారికే పదవులు దక్కుతాయని బలంగా నమ్మిన వ్యక్తిని నేను.....మన జాతీయ నాయకత్వం కూడా అదే సిద్ధాంతాన్ని పాటిస్తుంది. ఒక ఛాయ్ వాలాను,ప్రధానమంత్రిని చేసిన ఘనత బిజెపి, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత, కూడా మన బిజెపి దే కానీ ఇంతటి చరిత్ర ఉన్న బిజెపిలో ఈరోజు పార్టీ పదవుల పంపకాల్లో, ధన బలం ఉన్నవారికి, రాజకీయంగా లాబియింగ్ చేసే సామర్థ్యం చేసే వారికి పట్టణ అధ్యక్ష పదవి కట్టపెట్టి పార్టీ కోసం పనిచేసే నాలాంటి కార్యకర్తలకు మీ ఈ నిర్ణయం తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. మీరు ఎంపిక చేసిన వ్యక్తి యొక్క ప్రొఫైల్ ఏ విధంగా ఉందో అందరికీ తెలుసు. జనంలో అతనికి ఏ పేరు ఉందో నేను చెప్పాల్సిన అవసరం లేదు, కాబట్టి ఒంటెద్దు పోకడతో, మీరు చేసిన నియామకాన్ని వెంటనే రద్దు చేయాలి. అతడు పట్టణ అధ్యక్ష పదవికి అర్హుడు కాదు అతనికి ఇచ్చిన పదవి వెంటనే రద్దు చేసి పార్టీ కోసం పని చేసే వారికి పట్టణ అధ్యక్ష పదవి ఇస్తారని భావిస్తున్నాను ఆయన అన్నారు

# విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ ఉండాలి

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 04 మే:**ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కోసం నిర్మించతలపెట్టిన భవన నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ లాబ్ దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్సు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కూడా ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్నా యాప్ ద్వారా తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, వెలిశాల జ్యోతి, ఆకుల వెంకన్న, కేశవరెడ్డి, ఆనంద్ రెడ్డి, స్వప్న కరుణాకర్ రెడ్డి ,పాశం రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏకగ్రీవం ఎన్నిక





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**దుద్దెడ గ్రామానికి చెందిన మాదిగ కుల ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ఏర్పారుచు కొని ఆదివారం రోజు ఎస్సీ కమ్యూనిటీ భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పల్లెభూపతి రాజు, ఉపాధ్యక్షులు గా కొమ్ము నరేష్, రోసిలి నర్సిములు,ప్రధాన కార్యదర్శిగా పల్లెస్వామి,కోశాధికారులు రాజశేఖర్, సంపత్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన మాతోటి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు మనకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా ముందుండి పోట్లాడమే కాకుండా మన సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కొమ్ము నరసింహులు,బాకీ రాజు,పల్లె అరుణ్,పల్లె రాజు,పిల్లి రాజు,కోడుర్ రాజు తో పాటు తదితరరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి అనేక రంగాలలో ముందుకు వెళ్లాలి. భీమ్ లక్ష్మణ్ ముదిరాజ్.



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం:** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీమ లక్ష్మణ ముదిరాజ్ మర్యాదపూర్వకం గా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా గౌరవ ముఖ్య కార్యదర్శి గా రామకృష్ణ రావు గతంలో అందించిన విశేష సేవలను కొనియాడుతూ, ఆయన చేసిన సేవకు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా, ఆయన కొత్తగా ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా,రానున్న రోజుల్లో ఆయన సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధికి అన్ని రంగాలలో వేగవం తమైన పురోగతి సాధ్యం కావాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామి ని దర్శించుకున్న బీసీసీఐ & హెచ్ సి ఏ. పిచ్ క్యూరేటర్

**YL చంద్రశేఖర్**



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,చేర్యాల, జనగామ నియోజకవర్గం:**కొమురవెల్లి మల్లన్న స్వామి దయతో తెలంగాణ ప్రజలు సుభిక్షం గా ఉండాలని మరియు ఇండియా క్రికెట్ టీమ్ మరిన్ని విజయాలు సాధించి మన ఇండియా కూ మంచి పేరు తేవాలని మరియు మల్లన్న స్వామి దయతో మన సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ ప్లే ఆఫ్ కు చేరుకోవాలని కోరుకుంటూన్నను. అన్నారు మల్లన్న స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న %ూ% చంద్రశేఖర్ ని కొమురవెల్లి దేవస్థానం సూపరడెంట్ సురేందర్ రెడ్డి మరియు ఆలయ అర్చకులు మల్లికార్జున్ సన్మానంచినారు ఇట్టి కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగా సమస్యలను పరిష్కరించాలి..

**హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన రామినేని శ్రీనివాసరావు.........**



**మనప్రజాప్రతినిధి//కోదాడ:**రవాణారంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కోరారు. ఆదివారం కోదాడ పట్టణానికి సమీక్ష సమావేశానికి విచ్చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశం ముగించుకొని హెలి ప్యాడ్ వద్దకు చేరుకోగా అక్కడే ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి ఎంపీ సామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర ఉన్నత అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎన్నికల సమయంలో రవాణా రంగానికి అనేక హామీలు ఇచ్చారని హామీలను అమలు చేయవలసిందిగా వారిని కోరారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం పెద్ద సమస్యగా మారిందని రవాణా శాఖ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి వీలైనంత తొందరలో పరిష్కరించాలని కోరారు.

# జై భీమ్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో చలి వేంద్రం..



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ సొసైటీ అధ్యక్షులు బొట్ల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ చలి వేంద్రం సామాన్య ప్రజలకు, రహదారిన వెళుతున్న ప్రజలందరికీ ఈ వేసవి కాలంలో మండుతున్న ఎండలకు కొంత దప్పికను తీర్చుట కోసం ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రంను ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో అతిథులుగా మాజీ సర్పంచులు గంట సమ్మిరెడ్డి, వెలగందుల కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ పెండేల మల్లయ్య, ఇన్చార్జిలు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, కార్యదర్శి ప్రమోద్ ఆర్గనైజర్ భవేష్, సభ్యులు శ్రీను, చరణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల (జోనల్) కార్యదర్శిగా బండారి కుమార్ యాదవ్



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ గోపాలపూర్ (జోనల్ ) బి. జె. పి కార్యదర్శి గా 55 డివిజన్ భీమారం కు చెందిన బండారి కుమార్ యాదవ్ ను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు బండి హరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బండి హరీష్ బండారి కుమార్ యాదవ్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం బండారి కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సమ్మయ్య యాదవ్, యస్. సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, రావు పద్మ, మార్తినేని ధర్మ రావు, హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, 66 డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, బండి హరీష్, బాబు రావు, సీనియర్ నాయకులు, పప్పుల రమేష్, నాతి రమేష్, అమృత్ రావు, అమరేందర్ రెడ్డి, కృష్ణ రాజ్, కమిటీ సభ్యులు జక్కుల రాజయ్య యాదవ్, 55, 56,67, డివిజన్, బీజేపీ నాయకులకి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# నీట్ (యూజీ) పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపీఎస్ సూర్యాపేట జిల్లా పోలీస్ నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా దురాజూపల్లి, ఇమాంపేట వద్ద ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ రెసిడెన్షియల్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, “పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు” తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు.ఎస్పీతో అదనపు ఎస్పి నాగేశ్వరరావు సూర్యాపేట ఆర్డిఓ సూర్యాపేట డివిజన్ డిఎస్పి పార్థసారథి చివ్వేంల ఎమ్మార్వో కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, పరీక్ష నిర్వహణ అధికారులు ఉన్నారు.

# మేన మామ పెళ్లికి వచ్చి హార్వెస్టర్ కిందపడి బాలుడు మృతి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 04:**చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో చిన్న శంకరంపేట్ మండలం శాలిపేటకు చెందిన మాలే హర్షిత్( 6) తన మేనమామ పెళ్లి మే 1 తారీకు న జరగగా, అట్టి పెళ్లికి తన తల్లిదండ్రులతో కలసి మేన మామ గ్రామమైన ఇబ్రహీంపూర్ వచ్చాడు, ఈరోజు ఉదయం హార్వెస్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా ( రివర్స్) వెనుకకు తీస్తున్న క్రమంలో వెనక ఉన్న హర్షిత్ ను డి కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, సమాచారం తెలుసుకున్న చేగుంట ఎస్సై జి, చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు

# ఈదురు గాలులతో కూడిన అకాల రాళ్ల వర్షం, తడిసి ముద్దయిన ధాన్యం, ఆందోళనలో రైతన్న




**మన ప్రజ ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 04:**చేగుంట మండలలోని చందాయి పెట్, మక్కారాజ్ పెట్, పోతనపల్లి, కసన్ పల్లి, పెద్ద్ శివనూర్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షాలు కురవడంతో కల్లాలో ఎండబెట్టిన వడ్లు పూర్తిగా తడిసి ముద్దయింది, భారీ వర్షానికి ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడం తో రైతులు లబోదిబోమంటున్నారు, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే సమయానికి ఇలా వర్షానికి కొట్టుకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు, స్పందించి తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, కొట్టుకుపోయిన వడ్లను, పంటలను, క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# పసుపులేటి నిశ్చయ తాంబూలాలు వేడుకలు :ఆశీర్వదించిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 04:** విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వర రావు ఏకైక కుమార్తె పసుపులేటి కావ్య నిశ్చయ తాంబూలాల వేడుకలు ఆదివారం విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా జరిగాయి. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన భర్త డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ నెల 23న వివాహం జరగనున్న కావ్య, మహేష్ లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ ప్రముఖులు చల్లగుళ్ళ నరసింహారావు, మహ్మద్ కమల్ పాషా, ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు, లైవ్ ,సృజన, నవరస స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కేజీ గంజాయి స్వాధీనం, ఇద్దరు వ్యక్తుల రిమాండ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:** సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలెంల గ్రామ శివారులో మున్సిపాలిటీ డంప్ యార్డ్ ఎదురుగా గల మామిళ్లపల్లి నిర్మల సమాధి దగ్గర 1 కేజీ గంజాయి తో పట్టుబడ్డ లి1) బాషానాయక్ తండాకి చెందిన అక్కినపల్లి సాయికిరణ్, 23 సం.లు మరియు 2) సూర్యాపేట టౌన్ కి చెందిన కలిమిత్తు శ్రీకాంత్ అలియాస్ సాయి , 25 సం.లు సూర్యాపేట జిల్లా ఎస్పి శ్రీ నరసింహ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ఇట్టి కేసు విషయంలో వెంటనే స్పందించిన డి.ఎస్.పి. కె. పార్థ సారథి పర్యవేక్షణలో రూరల్ సి.ఐ.రాజశేఖర్, రూరల్ ఎస్.ఐ. బాలునాయక్, ఆత్మకూరు ఎస్.ఐ. శ్రీకాంత్ వారి సిబ్బంది పైన తెలిపిన నిందితులను పట్టుకొని కేజీ గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించనైనది, ఇట్టి గంజాయి ని నిందితులు ఒడిస్సా బోర్డర్ నుండి తీసుకొచ్చారు, దీని విలువ సుమారుగా 10 వేలు రూపాయలు ఉంటుంది మరియు గంజాయి అమ్మిన, తరలించిన, సేవించినా కఠిన మైన చర్యలు ఉంటాయని ఎంతటి వారైనా ఉపేక్షించే ది లేదని తెలిపిన్నారు.

## వర్షం సృష్టించిన బీభత్సం

**వడగళ్ల వానతో చేతికందిన పంట నేల పాలు రైతన్న కన్నీటి పాలు**

**అకాల వర్షం తడిసిన వరి ధాన్యం**





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్** :అకాల వర్షం మరోసారి అన్నదాతను ఆగం చేసింది. ఆరబోసి అమ్మకానికి సిద్ధం చేసిన ధాన్యం వాన నీటి పాలైంది. కల్లాలలో కొనుగోలు కేంద్రాల వద్ద నిలువ చేసిన ఓట్లు తడిసిపోయి తల్లాడ కొండపాక మండలంలోని పలు గ్రామా ల్లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షములకు తల్లడ మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద నిలువ చేసిన ధాన్యం సుమారు 3000 ఎకరాల నిలువ చేసిన వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. కేంద్రాల్లో సరిపడా పంటలు లేకపోవడంతో రైతులు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోలేకపోయారు, కొన్నిచోట్ల వడగ0డ్లు పడడంతో కోతకు వచ్చిన వారి దెబ్బతిన్నది, వడ్లు రాలిపోయాయి, పొలాలు నెల కోరిగాయి, మొత్తంలో రైతులు నష్టపోయారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద పై రేకుల కప్పు కూలి రాజీవ్ రహదారి పై కిలో మీటరు మేర ట్రాఫిక్ జామ అయింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితురాలికి రేషన్ పంపిణీ



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్యగూడెంలో నివసిస్తున్న క్యాన్సర్ బాధితురాలు నన్నేపంగ కమలమ్మకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల తరఫున మానవతా దృక్పథంతో సహాయం చేయడం జరిగింది. క్లబ్ సీనియర్ సభ్యులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో కమలమ్మకు నెలకు సరిపడే కిరాణా మరియు బియ్యం అధ్యక్షులు జీలకర్ర రామస్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు పేదలకు తోడుగా నిలుస్తుంది. కమలమ్మ కుటుంబానికి అవసరమైనంతవరకు మేము అండగా ఉంటాంఅని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సుంకరి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు లాయర్ విశ్వనాథం, చిలక రాజుశ్రీనివాస్, లక్ష్మారెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు లోకేష్ తరువాత ఆయనేనా

**అమరావతి:**తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ విశ్వవిద్యా లయంగానే చెప్పాలి. అందులో నుంచి ఎందరో నాయకులు పుట్టారు. ఎంతో కీలకంగా ఎదిగారు. టీడీపీ లీడర్స్ బ్రహ్మాం డంగా తయారు చేసే ఫ్యాక్టరీ అన్న చంద్రబాబు మాటలలో నూరు శాతం సత్యం ఉంది. ఆ వరసలో కీలక నేతల వారసులు కూడా రాజ కీయం అందుకుంటున్నారు. అయితే ఇందులో ఎందరు సక్సెస్ అవుతున్నారు అంటే అది కూడా చూడాల్సి ఉంది. అయితే టీడీపీ వారసులు కూడా బాబు డైరెక్షన్లో బాగానే సక్సెస్ అవుతున్నారని చెప్పాల్సి ఉంది. అందులో అగ్రభాగాన కింజరాపు వారి వారసుడు ఉన్నారు. దివంగత ఎర్రన్నాయుడు కుమారుడు అయిన రామ్మోహన్ నాయుడు వారసుడుగా అడుగు పెట్టినా తండ్రిని మించిన తనయుడిగా రుజువు చేసుకుంటునారు. గట్టిగా నాలుగు పదుల వయసు లేదు కీలకమైన కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంతే కాదు పార్టీలో ప్రభుత్వంలో అత్యంత కీలకంగా ఉంటూ వస్తున్నారు. టీడీపీలో చంద్రబాబు లోకేష్ తరువాత మూడవ పేరు కచ్చితంగా రామ్మోహన్ దే వినిపిస్తోంది. ఇక ఢిల్లీ స్థాయిలో ఆయన టీడీపీ హవాను చాటుతున్నారు. కేంద్రం నుంచి నిధులను సాధించి పెట్టడంతో పాటుగా కేంద్రం ప్రకటించిన కార్యక్రమాలను ఏపీకి చేరువ చేసే పనిలో ఉన్నారు. అదే విధంగా చంద్రబాబు ఢిల్లీకి వెళ్తే కేంద్ర మంత్రుల నుంచి కేంద్ర పెద్దల దాకా అపాయింట్మెంట్లు తీసుకుని ఆయన టూర్ ని సక్సెస్ చేయడంలో రామ్మోహన్ అతి ముఖ్య భూమికను పోషిస్తున్నారు అని అంటున్నారు. రామ్మోహన్ కి నిబద్ధత ఉంది. అలాగే పనితీరులో జోరు ఉంది. తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషలలో ఆయనకు ఎంతో నైపుణ్యం ఉంది. అందుకే ఆయన మోడీ సభలలో అనువాదకుడిగా మారి పెద్దాయన ప్రశంసలు అందుకున్నారు. అమరావతి సభలో మోడీ మాట్లాడిన ప్రతీ మాటకు పూర్తిగా తెలుగులో అనువదించి ప్రధాని మనసులోని మాటలను జనాలకు చేర్చడంతో రామ్మోహన్ సెంట్ పర్సెంట్ సక్సెస్ అయ్యారు. మరో వైపు చూస్తే ఆయన పట్ల అటు చంద్రబాబు కానీ ఇటు ప్రధాని నరేంద్ర మోడీ కానీ ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నారు.

### వేమిరెడ్డీ ఉసురుపోసుకోవద్దు నెల్లూరులో మైన్ల మూసివేతపై వైసీపీ అనిల్ ఫైర్

**నెల్లూరు:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి ఓ రేంజ్ లో హవా కొనసాగించిన నెల్లూరు నేత అనిల్ కుమార్ యాదవ్.. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ఈ నేపథ ్యంలో ఆయన పారిపోయారని, ఇతర పార్టీల్లో చేరుతున్నారనే ప్రచారాలు కూడా సాగాయి. వీటిపై ఇవాళ ఆయన నెల్లూరులో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి క్లారిటీ ఇచ్చారు. తాను ఎక్కడికీ పారిపోలేదన్నారు. 10 నెలలు కుటుంబ వ్యక్తిగత కారణాల వల్ల రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు నెల్లూరు జిల్లాలో వైసీపీ పేరు చెప్పి భారీ ఎత్తున ప్రభుత్వం గనుల్ని మూయించివేయడాన్ని అనిల్ యాదవ్ తీవ్రంగా తప్పుబట్టారు. నెల్లూరు జిల్లాలో ఈ ప్రభుత్వం రాకముందే అక్రమ మైనింగ్ పై 255 కోట్ల మేర జరిమానా విధించారు. దాన్ని ప్రభుత్వం వసూలు చేసుకోవడంలో తప్పులేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మైనింగ్ ఆపేసి తనిఖీలు చేశారని, రిపోర్ట్ వచ్చాక గనులు తెరిచారా అని ప్రశ్నించారు. పెనాల్టీ లేనివి తెరవకుండా పెనాల్టీ ఉన్న మైన్లను ఓపెన్ చేశారని అనిల్ ఆరోపించారు. జిల్లాలో యాక్టివ్ మైన్స్ 100 ఉన్నాయని, వీటిని ఎందుకు ఓపెన్ చేయకుండా ఎంపిక చేసిన 30 మాత్రమే ఓపెన్ చేశారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రభుత్వానికి జిల్లా నుంచి 150 కో ట్లు వస్తే ఇప్పుడు 30-40 కోట్లు మాత్రమే వస్తున్నాయని గుర్తుచేశారు. మైన్లు మూసివేత వల్ల 10 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మైన్లు తెరవారని ఓనర్లు కోర్టుకెళ్లారని, ఫిబ్రవరి 10 కల్లా చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా వినకపోవడంతో కోర్టు ధిక్కార పిటిషన్లు వేశారని అనిల్ గుర్తుచేశారు. మైన్లు తెరవకపోవడం వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోతున్నారని ఫెమీ ప్రభుత్వానికి లేక రాసిందని అనిల్ తెలిపారు. ఎంపీ వేమిరెడ్డికి సంబంధించిన ఇద్దరు మాత్రమే ఇప్పుడు మైనింగ్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల గనుల పరిశ్రమపై ఆధారపడిన ఎంతో మంది నష్టపోతున్నారని ఆరోపించారు. వారి ఉసురుపోవద్దని ప్రభుత్వానికి సూచించారు. జి ల్లాలో గనుల మైనింగ్ ఆధారాల్ని బయటపెట్టారు.

## చెరుకుపల్లి గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

## : సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 04:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం చెరుకుపల్లి తుమ్మల నగర్ గ్రామాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యం లో ఖమ్మం జిల్లా కలెక్టర్ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా గిరిజనులు పోడు కొట్టి సాగు చేసు కుంటున్న భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల పేరుతో ఊడగొట్టి అడ్డుకున్న వారిపై అక్రమంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగింది. పేద గిరిజనులైన వారి పట్ల ఫారెస్ట్ అధికారులు కనీసం మానవత్వం మరిచి సాగు చేసుకుంటున్న భూములు, భూముల్లో మొక్కలు నాటడానికి ప్రయత్నిస్తే గిరిజనులు



అడ్డుకున్నారని వారిపై కేసులు పెట్టారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో కలెక్టర్ కి వివరించడం జరిగింది. స్పందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ అట్టి భూములపై విచారణ జరిపి గిరిజనులకు చెందే విధంగా చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు అతిగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తప్పవని గిరిజనులకు వారు మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చినట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం ,గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య ,తాటి రాజమ్మ, భద్రమ్మ రాజు కూరం భద్రమ్మ రాధ 20 మందికి పైగా గిరిజనులు కలెక్టర్ ను కలవడం జరిగింది

## పాకిస్తాన్ గగనతల నిషేధం హైదరాబాద్, దక్షిణాది నగరాలకు నో ఎఫెక్ట్




**అమెరికా :**పహల్గామ్ దాడి నేపథ్యంలో పాకిస్తాన్ విధించిన ఆంక్షల కారణంగా ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికాకు ప్రత్యా మ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. దేశంలోని మరో నగరానికి విమానం నడిపి, ఆపై ఉత్తర అమెరికా రాష్ట్రాలకు వెళ్లే అవకాశాన్ని పరిశీలిస్తోంది. దీనివల్ల పాకిస్తాన్ గగనతలాన్ని నివారించే ఖర్చు తగ్గుతుందని వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికాకు 71 విమానాలను నడుపుతోంది. వీటిలో 54 సర్వీసులు ఢిల్లీ నుండి బయలుదేరుతాయి. కంపెనీ ప్రత్యామ్నాయాల కోసం చూస్తున్నట్లు తెలియజేసింది. ఇతర దేశాలలో టెక్-స్టాప్‌లను తగ్గించి, యుఎస్ కు మరిన్ని నాన్-స్టాప్ విమానాలను ప్రవేశపెట్టాలని చూస్తున్నట్లు పేర్కొంది. ఢిల్లీ , ఉత్తర నగరాల నుండి బయలుదేరే అన్ని విమా నాలు అరేబియా మహాసముద్రం మీదుగా ప్రయాణి స్తున్నాయి. దీనివల్ల సమయం , ఖర్చులు పెరుగుతున్నాయి. న్యూఢిల్లీ నుండి వెళ్లే విమానాలు ముంబై లేదా అహ్మదాబాద్‌ను టెక్-స్టాప్‌లుగా తీసుకుంటే, యూరోపియన్ నగరాల్లో ఆగాల్సిన అవసరం ఉండదని వార్తలు వస్తున్నాయి. అందుకే ఎయిర్ ఇండియా ఈ అవకాశాన్ని పరిశీలిస్తోంది. పాకిస్తాన్ గగనతలం మూసివేయ బడటంతో ఎయిర్ ఇండియా రూ. 5200 కోట్ల నష్టాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. ఇతర భారతీయ విమానయాన సంస్థలు ప్రతి నెలా అదనంగా రూ. 306 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. యాదృచ్ఛికంగా పాకిస్తాన్ భారతీయ విమానయాన సంస్థల కోసం తన గగనతలాన్ని మూసివేసింది. అయితే అంతర్జాతీయ విమానయాన సంస్థలు స్వచ్ఛందంగా ఇతర విమాన మార్గాల కోసం చూడాలని నిర్ణయిం చుకు న్నాయని చెబుతున్నారు. దీనివల్ల పాకిస్తాన్ తన గగనతలాన్ని ఉపయోగించుకున్నందుకు వాటి నుండి పొందే మిలియన్ల డాలర్లను కోల్పోతుంది. 2019లో పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసివేసినప్పుడు అది 10 కోట్ల డాలర్లను కోల్పోయింది. గత రెండు రోజులలో లుఫ్తాన్స, బ్రిటిష్ ఎయిర్‌వేస్, స్విస్, ఎయిర్ ఫ్రాన్స్, ఐటీఏ, లాట్ ప్రత్యామ్నాయ మార్గాలను తీసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఇది ప్రయాణానికి అదనంగా ఒక గంట సమయం తీసుకుంటుంది. ఇంధన ఖర్చులను ప్రయాణీకులు భరిస్తున్నారు. పాకిస్తాన్ కూడా భారతదేశం తన గగనతలాన్ని మూసివేయడంతో సమస్యలను ఎదుర్కొంటోంది. కౌలాలంపూర్ విమానం 5.30 గంటలకు బదులుగా 8.30 గంటలు పడుతుంది. బంగ్లాదేశ్ , శ్రీలంకకు కూడా ఎక్కువ మార్గాలను తీసుకోవలసి వస్తుంది. అయితే భారతదేశంలోని ఉత్తర నగరాలకు ఈ సమస్య ఎక్కువ. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై , అహ్మదాబాద్ నుండి బయలుదేరే విమానాలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోవడం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇక్కడి నుంచి బయలు దేరే విమానాలు పాకిస్తాన్ మీదుగా వెళ్లవు.. ఇటు అరేబియా సముద్రం.. ఇటు బంగాళఖాతం నుంచి వెళతాయి కాబట్టి పాకిస్తాన్ గగనతల నిషేధం దక్షిణాది నగరాలపై ఎలాంటి ప్రభావం చూపించదు. సో ఎయిర్ ఇండియా కూడా అమెరికా సహా వివిధ నగరాలకు ఇక నుంచి ముంబై, అహ్మదాబాద్, దక్షిణాది నగరాల నుంచే ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.

## వల్లభనేని వంశీకి ఏమైంది హటాత్తుగా ఆసుపత్రికి తీసుకెళ్లారేం

**విజయవాడ:**పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా విజయవాడ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే.. వైసీపీ నేత వల్లభనేని వంశీ అనారోగ్యానికి గురయ్యారు. ఒకదశలో ఆయన పరిస్థితి ఏ మాత్రం బాగోలేకపోవటంతో అప్పటికప్పుడు జైలు నుంచి ఆసుపత్రికి తరలించారు. దాదాపు 3 గంటల పాటు వైద్య పరీక్షలు నిర్వహించి.. అనంతరం జైలుకు తరలించారు. జైలు నుంచి ఆసుపత్రికి తరలించే క్రమంలో వల్లభనేని వంశీని చూసిన వారంతా ఆశ్చర్యపోయిన పరిస్థితి. కారణం.. చూసినంతనే గుర్తు పట్టలేని విధంగా వల్లభనేని వంశీ కనిపించటమే. కాళ్ల వాపులు.. శ్వాస సమస్యను ఎదుర్కొంటున్న వంశీకి.. శనివారం మధ్యాహ్నం వేళలో శ్వాస తీసువటానికి సైతం ఇబ్బంది పడుతున్నట్లుగా గుర్తించారు. దీంతో ఆయనకు జైల్లోనే ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే.. పరిస్థితి తీవ్రంగా ఉందన్న



అభిప్రాయంతో ఉన్నతాధికారులకు జైలు అధికారులు సమాచారం అందించారు. దీంతో ఆయనకు అత్యవసర వైద్యం కోసం జైలు నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వంశీని ఆసుపత్రికి తరలించే సమాచారం వైద్యులకు లేకపోవటంతో అప్పటికి డాక్టర్లు అందుబాటులో లేరు. దీంతో.. ఇంటికి వెళ్లిన వైద్యులకు సమాచారం అందించి.. అత్యవసరంగా రప్పించారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో వెయిట్ చేయాల్సి వచ్చింది. ఆయనకు గుండె.. శ్వాసకోశ.. జనరల్ ఫిజీషియన్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో పలు పరీక్షలు నిర్వహించారు. దాదాపు మూడు గంటలకు పైనే ఆసుపత్రిలో ఉంచి పరీక్షలు చేయించారు. బీపీలో హెచ్చుతగ్గులు.. ఆస్తమా కారణంగా ఆయాసం లాంటి సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. కాళ్లకు వాపులు రావటంపైనా వైద్యులు పరీక్షలు జరిపారు. బీపీ మాత్రల్ని ఈ మధ్యన మార్చినట్లుగా గుర్తించిన వైద్యులు.. కొన్ని మెడిసిన్స్ తో పాటు.. కొన్ని సూచనలు చేశారు. రిపోర్టులను పరిశీలించిన వైద్యులు.. తీవ్రమైన అనారోగ్యం లేదన్న విషయాన్ని గుర్తించారు. దీంతో.. రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో తరలించారు.

## ఎంత రిక్వెస్ట్ చేసినా పట్టించుకోవట్లే భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆందోళన..

**జగిత్యాల:**సహజంగా.. భర్త వేధింపులు భరించలేక..భార్యలు ఆందోళన చేస్తారు.. ఇలాంటి సంఘటనలు తరుచు జరుగుతుంటాయి.. కానీ.. భర్తే ఆందోళన చేశాడు. భార్య కాపురానికి రావడం లేదని మహిళా సంఘాలతో కలిసి భార్య ఇంటి ఎదుట బైటయించాడు.

వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ప్రకాశం రోడ్‌లో నివసిస్తున్న గాజుల అజయ్ అనే వ్యక్తి భార్య శివాని ఇంటి ఎదుట మహిళ సంఘాలతో బైఠాయించాడు. భార్యతో రెండేళ్ల బాబుతో కలిసి తల్లిగారి ఇంటివద్దే ఉంటుంది. భర్తత గొడవ జరగడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. తీసుకురావడానికి పలుమార్లు ప్రయత్నించాడు. పెద్ద మనుషులతో కూడా చెప్పించాడు. అయినప్పటికీ.. ఆమె భర్త వద్దకు వచ్చేందుకు ముందుకు లేదు.

ఇక నుంచి ఏమీ అనను..మంచిగా చూసుకుంటానని భరోసా ఇచ్చినప్పటికీ ఆమె మనసు మారలేదు. ఈ క్రమంలో భర్తకు ఓపిక నశించి.. అత్తగారి ఇంటి ఎదుట బైఠాయించాడు. మహిళా సంఘాలు కుడా అతనికి మద్దతు ఇచ్చాయి.

అయితే అత్తవారింటికి వెళ్తే తనకు రక్షణ లేదని భార్య శివాని ఆరోపిస్తోంది. నిత్యం వేధింపులకు గురి చేస్తూ.. ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తోంది. భార్య ఎంతకూ బెట్టు




వీడకపోవడంతో.. చాలాసేపటి తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాడు భర్త.

అయితే భర్త ఈ ఆందోళనను చూసి.. స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భర్తలు.. ఆందోళన చేసిన సంఘటన చూడటం ఇదే తొలిసారి అంటున్నారు. ఇప్పటికైనా భార్య మనస్సు కరుగుతుందో లేదో వేచి చూడాలి.

## ప్రపంచంలో అగ్రస్థానంలో భారత్

**జర్మనీ:**భారతదేశం ఇప్పుడు కృత్రిమ మేధస్సు రోజువారీ జీవితంలో భాగంగా వాడటంలో ప్రపంచ దేశాలన్నింటి కంటే ముందుంది. ఇటీవలే విడుదలైన ఒక నివేదిక ఈ ఆసక్తికరమైన విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. స్టాటిస్టా కన్స్యూమర్ ఇన్‌సైట్స్ ఆగస్టు , సెప్టెంబర్ 2024 మధ్య నిర్వహించిన సర్వే ప్రకారం, భారతదేశంలో 41% మంది ప్రజలు ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో సాధనాలను వినియోగిస్తున్నారు. ఈ సర్వేలో ప్రతి దేశం నుండి 18 నుండి 64 సంవత్సరాల వయస్సు గల 1,250 మంది పాల్గొన్నారు. రోజువారీ వినియోగంలో భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే చాలా ముందంజలో ఉంది. బ్రెజిల్‌లో 33% మంది రోజువారీ ఉపయో గిస్తుండగా, మెక్సికోలో ఇది 24%గా ఉంది. జర్మనీ , యునైటెడ్ కింగ్‌డమ్‌లలో కేవలం 21% మంది మాత్రమే దీనిని ఉపయోగిస్తున్నారు. ఇక యునైటెడ్ స్టేట్స్ కేవలం 20% మంది రోజువారీ వినియోగదారులతో చివరి స్థానంలో నిలిచింది. ఈ




గణాంకాలు భారతదేశంలో ప్రజల దైనందిన జీవితంలో ఎంత వేగంగా ఒక అంతర్భాగంగా మారుతోందో స్పష్టం చేస్తున్నాయి. డెలాయిట్ నివేదిక ప్రకారం.., కేవలం వ్యక్తిగత వాడకానికే పరిమితం కాలేదు. ప్రభుత్వం, బ్యాంకులు , టెలికాం వంటి కీలక రంగాలను సమూలంగా మారుస్తోంది. ఈ రంగాలు తమ వ్యవస్థలను మెరుగుపరచడానికి, డేటా భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి , పౌరులకు మెరుగైన సేవలను అందించడానికి విరివిగా ఉపయోగిస్తున్నాయి .డెలాయిట్ నివేదిక ప్రకారం.., భారతీయ కంపెనీలు వేగవంతమైన, మెరుగైన ఫలితాల కోసం చిన్నవి, వేగవంతమైన నమూనాలను అవలంబిస్తున్నాయి. అయితే ఈ పరివర్తన అంత సులభం కాదు. దీనికి సురక్షితమైన, విశ్వసనీయమైన, కాలక్రమేణా వృద్ధి చెందగల కొత్త సిస్టమ్ డిజైన్‌లు అవసరం. మరో గ్లోబల్ నివేదికలో గార్ట్‌నర్ ఒక కీలక అంచనా వేసింది. 2024 చివరి నాటికి, ప్రపంచవ్యాప్తంగా ద్వారా ట్రిలియన్ల వ్యాపార విలువ సృష్టించబడుతుందని , 8.1 బిలియన్ పని గంటలు ఆదా అవుతాయని గార్ట్‌నర్ అంచనా వేసింది.

భారతదేశం ఈ బలమైన వాడకం సాంకేతిక రంగంలో దేశం ఎంత వేగంగా పురోగమిస్తుందో స్పష్టంగా చూపిస్తుంది. దైనందిన జీవితాన్ని ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తోంది.